ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలి

వనస్థలిపురం, మార్చి 30 : ప్రజలంతా వారి సంస్కృతులకు అనుగుణంగా ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. టీచర్స్ కాలనీ ఫేజ్3 కాలనీలో ఉన్న శ్రీగిరి కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో గణపతి, సరస్వతి, ధ్యానాంజనేయ స్వామి విగ్రహాలను ప్రతిష్ఠించారు. ఈ ఉత్సవాలలో శని వారం ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని స్వామివారిని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ సంక్షేమ సంఘం నాయకులు, కాలనీవాసులు, బీఆర్ ఎస్ నాయకులు పాల్గొన్నారు.

శ్రీగిరి కల్యాణ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలలో పాల్గొన్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

నేడు డయల్ యువర్ డీఎం కార్యక్రమం

హయత్‌నగర్, మార్చి 30 : ఆర్టీసీ హయత్‌నగర్ డిపో-1, డిపో-2 లల్లో డయల్ యువర్ డీఎం కార్యక్రమాన్ని ఆదివారం ఉదయం 11 గంటల నుంచి 12 వరకు నిర్వహించనున్నట్లు డిపో-1 మేనేజర్ విజయ్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. హయత్‌నగర్ పరిసర ప్రాంతాల్లోని ప్రయాణికులు, ప్రజలు తమ విలువైన సలహాలు, సూచనలు హయత్‌నగర్ డిపో-1 మేనేజర్ నంబర్ 9959226138, డిపో-2 మేనేజర్ నంబర్ 9959226419లో సంప్రదించాలని కోరారు.

యువకుడిపై దాడి.. కేసు నమోదు

మాదన్నపేట, మార్చి 30: యువకుడి పై అకారణంగా ముగ్గురు మైనర్లు దాడి చేసి గాయపరచిన సంఘటన సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సంతోష్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని డీఆర్‌డీఎల్ చౌరస్తా వద్ద ఉప్పుగూడ బస్తీకి చెందిన కౌశిక్ ఫంక్షన్ పూర్తి చేసుకొని వెళుతుండగా అకారణంగా ముగ్గురు బాలురులు దాడి చేయడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేసి ముగ్గురు బాలురులను జువైనల్ హోం కు తరలించామని తెలిపారు.

వాల్‌పోస్టర్ విడుదల

ముషీరాబాద్, మార్చి 30 అంబేద్కర్ ఫొటో సాధన సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్, ఆర్చీ చరిత్రతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను శనివారం బీసీ సంక్షేమసంఘం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ ఆర్.కృష్ణయ్య, సాధన సమితి జాతీయ అధ్యక్షుడు జేరిపోతుల పరశురామ్‌తో కలిసి ఆవిష్కరించారు. విద్యానగర్‌లోని బీసీ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, నందగోపాల్, రామకృష్ణ, రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్, మార్చి 30 : భక్తి సాహిత్య సాంస్కృతిక పరిశోధన కేంద్రం తులసీభవన్ స్వర్ణోత్సవాలు శనివారం జరిగాయి. నృత్య విభాగం విద్యార్థులు నాటక ప్రదర్శనలు నిర్వహించారు. కార్యక్రమానికి ఆచార్య చింతా గణేశ్ ముఖ్యఅతిథిగా విచ్చేసి ఉత్తమ ప్రతిభకనబర్చిన వారికి పురస్కారాలు అందచేశారు. ఆచార్య ప్రదీప్‌కుమార్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిటీ కాలేజ్ అధ్యాపకురాలు హెచ్.కె. వందన, వెంకటాచారి, జంగయ్య గౌడ్, భవాని, అశోక్, స్వరాజ్, ధారేశ్వరి, సంధ్య, భాగ్యవతి, భవానీ, మాధవి, ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

కబ్జాలపై కేఎల్ ఆర్ మాట్లాడటం హాస్యాస్పదం

మాట్లాడుతున్న నియోజకవర్గ బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ

ఆర్కేపురం, మార్చి 30 : మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి గురించి మాట్లాడే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేఎల్ఆర్‌ది కాదని, కబ్జాల గురించి ఆయన మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్‌శర్మ అన్నారు. శనివారం ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మంత్రులే పార్టీ గేట్లు ఓపెన్ చేశామని పదే పదే అంటూ ఇతర పార్టీల నాయకులను చేర్చుకుంటున్నారని తెలిపారు. మీరు గేట్లు తెరిచినా మూసుకున్న సబితాఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరే ప్రసక్తేలేదన్నారు. గతంలో ఎన్నడూ చూడని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి స్వయానా ఎమ్మెల్యేల, ఎంపీల ఇంటివద్దకు వెళ్లి పార్టీలో చేరాలని అడగడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఓ ముఖ్యమంత్రి ఇంతలా దిగజారుడు రాజకీయాలు చేయడం సిగ్గుచేటన్నారు. తమ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేల మీద నమ్మకం లేకనే బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలను ఎంపీలను తమ పార్టీలో చేర్చుకుంటున్నారన్నారు. మాజీ మంత్రి సబితాఇంద్రారెడ్డిని ఉద్దేశించి అవినీతిపరులు పార్టీలోకి రాకుండా చూడాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్‌రెడ్డి ముందే కేఎల్ఆర్ మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ప్రజలకు ఇచ్చిన మాటలకు కట్టుబడి సబితాంద్రారెడ్డి నిరంతరం ప్రజల మధ్య ఉంటూ మహేశ్వరం నియోజకవర్గాన్ని వేల కోట్లతో అభివృద్ధి చేసిందన్నారు. ప్రజలకు సేవ చేయాలంటే అధికార పార్టీలో ఉండాల్సిన అవసరం లేదన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి తలకిందులు చేసి పోర్లు దండాలు పెట్టిన సబితాఇంద్రారెడ్డి కాంగ్రెస్ పార్టీలో చేరదన్నారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లే సబితాఇంద్రారెడ్డి పార్టీలోకి వస్తుందని, ఆమె కోసం జిల్లాలో మంత్రి పదవిని ఆపుతున్నారని సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. నియోజకవర్గంపై ఎలాంటి అవగాహన లేని వారు కూడా నియోజకవర్గం గురించి మాట్లాడటం సరికాదన్నారు. సబితాఇంద్రారెడ్డిపై అసత్య ఆరోపణలు, అవినీతి ఆరోపణలు చేస్తే సహించేదిలేదని హెచ్చరించారు. నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, కంచర్ల శేఖర్,జగన్మోహన్‌రెడ్డి, దుబ్బాక శేఖర్, మహ్మద్ షఫీ, అల్లాపుద్దీన్‌పటేల్, పాషా పాల్గొన్నారు.

వరదనీటి కాలువ మళ్లింపుపై ప్రత్యేక సమావేశం

హయత్‌నగర్: వనస్థలిపురం ఈస్ట్రన్ కాలనీల నుంచి హైకోర్టు కాలనీ, జగదాంబ కాలనీల మీదుగా వెళ్లే వరదనీటి కాలువకు అవుట్‌లెట్ నిర్మాణం కోసం నిధులు మంజూరై కాలం గడుస్తున్నప్పటికీ కాలువ నిర్మాణంపై ప్రైవేట్ ల్యాండ్ యజమానులు నిరాకరించడంతో శనివారం స్థానిక కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి, టౌన్‌ప్లానింగ్, ఇంజినీరింగ్ విభాగం, స్థానిక కాలనీవాసులతో కలిసి హైకోర్టు కాలనీలో సమావేశమయ్యారు. ఈ సమావేశంలో టౌన్ ప్లానింగ్ అధికారులు పావని, డీఈ దామోదర్‌రావు, ఏఈ చంద్రశేఖర్, వర్క్ ఇన్‌స్పెక్టర్ సురేశ్, ఈస్ట్రన్ కాలనీ అధ్యక్షుడు దీపావళి శ్రావణ్, ప్రధాన కార్యదర్శి సుధీర్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, మురళి, దామోదర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, మాదవ రెడ్డి, శేఖర్‌రెడ్డి, నాగరాజు పాల్గొన్నారు.

వాటర్‌లైన్ అవుట్‌లెట్‌పై చర్చిస్తున్న కార్పొరేటర్ నవజీవన్‌రెడ్డి,మున్సిపల్ అధికారులు

స్టీల్ బ్రిడ్జి నిర్మాణం పరిశీలన

ఆలయ కమిటీ ప్రతినిధులతో చర్చిస్తున్న జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఎస్సీఈ దత్తుపంత్

సైదాబాద్, మార్చి 30 : చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయం నుంచి సంతోష్‌నగర్ చౌరస్తా వరకు నిర్మిస్తున్న స్టీల్ బ్రిడ్జి నిర్మాణ పనులను శనివారం జీహెచ్ఎంసీ ప్రాజెక్ట్ ఎస్సీఈ దత్తుపంత్ పరిశీలించారు. అనంతరం సైదాబాద్ హనుమాన్ ఆలయంపై భాగంపై ఏర్పాటు చేసే ప్రేమ్స్‌తో ఆలయానికి జరిగే విఘాతాన్ని పరిశీలించి ఆలయ కమిటీ ప్రతినిధులు, బీజేపీ నాయకులతో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్టీల్ బ్రిడ్జి నిర్మాణంతో ఆలయానికి ఇబ్బందులు, విఘాతం కలుగకుండా తగు జాగ్రత్తలు తీసుకుంటామని, భక్తుల మనోభావాలను గౌరవిస్తామని ఆయన వెల్లడించారని తెలిపారు. మరోసారి జీహెచ్ఎంసీ అధికారులతో క్షేత్ర స్థాయిలో బ్రిడ్జి నిర్మాణ పనులను పరిశీలిస్తామని, స్థానికుల, భక్తుల అభిప్రాయాలను పరిగణమంలోకి తీసుకుంటామని చెప్పారని వారు పేర్కొన్నారు. సహదేవ్ యాదవ్, చెవ్వ సతీష్‌కుమార్, శ్రీకాంత్ రెడ్డి, వెంకట్ రెడ్డి, వినోద్, నిరంజన్, నాగరాజ్ పాల్గొన్నారు.

జనన, మరణ ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం

ఎల్బీనగర్ , మార్చి 30: ఎల్బీనగర్ మూడు సర్కిళ్ల కార్యాలయంలోని జనన, మరణ ధ్రువీకరణ పత్రాలు జారీ చేసే కీలకమైన విభాగంలో అవుట్‌సోర్సింగ్ సిబ్బందితో నడిపిస్తున్నారు. ఈ విభాగంలో మొత్తం ఏడుగురు ఉద్యోగులు ఉన్నారు. వీరిపై ఏఎంసీలను నియమించినప్పటికీ వారు ఈ విభాగంపై అజామాయిషీ చేసేంత పరిస్థితి కన్పించడం లేదు. ఈ విభాగంలో పర్మినెంట్ ఉద్యోగులను నియమిస్తే ఇలాంటి సమస్యలు ఉత్పన్నం కావని స్థానికులు అంటున్నారు. జీహెచ్ఎంసీ ఎల్బీనగర్ జోనల్ కమిషనర్‌తో పాటుగా హయత్‌నగర్, ఎల్బీనగర్, సరూర్‌నగర్ సర్కిళ్ల ఉప కమిషనర్లు జనన, మరణ విభాగంపై దృష్టి సారించి పరిస్థితులను చక్కదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు కోరుతున్నారు. వారాల తరబడి సర్టిఫికెట్ల జారీలో జాప్యం జరుగుతుందని ఆరోపిస్తున్నారు.

వెంకటనర్సింహారెడ్డి సేవలు అభినందనీయం



వెంకటనర్సింహారెడ్డి దంపతులకు మెమెంటో అందజేస్తున్న పీఆర్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కన్నయ్యగారి గోవర్ధన్ యాదవ్

చంపాపేట, మార్చి30: అక్షరాలు దిద్దే అతి చిన్న వయస్సులో ఉండే విద్యార్థులకు అర్థమయ్యే శైలిలో విద్యాబుద్ధులు నేర్పించటంలో ప్రధానోపాధ్యాయుడు వెంకటనర్సింహారెడ్డి ఎంతో సిద్ధహస్తుడని సరూర్‌నగర్ మండల విద్యాధికారి కృష్ణ అన్నారు. చంపాపేట డివిజన్ కర్మన్‌ఘాట్ క్రాంతి క్లబ్ ఆవరణలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయుడు వెంకటనర్సింహారెడ్డి ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో విద్యార్థులు, పాఠశాల ఉపాధ్యాయుల సంయుక్త ఆధ్వర్యంలో ఆయనకు వీడ్కోలు సమావేశం నిర్వహించి ఆయనను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సరూర్‌నగర్ మండల విద్యాశాఖ అధికారి కృష్ణ, మండల నోడల్ అధికారి అరుణ్‌కుమార్, కాంప్లెక్ హెచ్ఎం ఉమాదేవి, రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం పీఆర్‌టీయూ మాజీ ప్రధాన కార్యదర్శి గుర్రం చెన్నకేశవరెడ్డి, పీఆర్‌టీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్‌యాదవ్, సంఘం సరూర్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, పలు పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హాజరై హెచ్ఎం వెంకటనర్సింహారెడ్డిని సన్మానించి వీడ్కోలు పలికారు. అనంతరం ఎంఈఓ కృష్ణ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తిలో హెచ్ఎం వెంకటనర్సింహారెడ్డి ఎంతో ఓర్పుతో 40 సంవత్సరాలు తన సేవలందించడం అభినందనీయమన్నారు.

బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్స్ అధ్యక్షుడిగా రఘురాంరెడ్డి

చిక్కడపల్లి, మార్చి 30 : బార్ అసోసియేషన్ ఆఫ్ లేబర్ కోర్ట్స్ అధ్యక్షుడిగా కె.రఘురాంరెడ్డి విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయన శనివారం మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఓటు వేసి గెలిపించిన న్యాయవాదులకు కృతజ్ఞతలు తెలిపారు. న్యాయవాదుల సమస్యలు పరిష్కరించడానికి తనవంతు కృషి చేస్తానని తెలిపారు. అదే విధంగా ఉపాధ్యక్షులుగా వి.తిరుపతి రెడ్డి, రంజిత్ రెడ్డి, కిరణ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి మధుసూదన్, ఎగ్జిక్యూటీవ్ కమిటీ సభ్యుడిగా టీవీ రమేశ్ ఎన్నికయ్యారు.

3న సేవా పురస్కారాలు ప్రదానం

ముషీరాబాద్, మార్చి 30: చిమ్మపూడి ఫౌండేషన్, లిటిల్ మ్యూజిషియన్స్ అకాడవీ ఆధ్వర్యంలో ఈ నెల 3న క్రోధి ఉగాది వేడుకలు, వివిధ రంగాల ప్రముఖులకు సేవా పురస్కారాలు ప్రదానం చేయనున్నట్లు ఆ సంస్థ నిర్వాహకులు చిమ్మపూడి శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో తెలిపారు. త్యాగరాయగానసభలో కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు తెలిపారు.

IN THE COURT OF THE III ADDL.JUNIOR CIVIL JUDGE: R.R.DISTRICT : AT: L.B.NAGAR.
O.S.No. 172 OF 2024
Between:
B.Jagadeesh & others ...Plaintiffs
And
The Tashildar, Saroornagar Mandal & another ...Defendants
To
All concerned
The Plaintiffs above named have filed the above suit for Declaration to declare that the Plaintiffs are legal heirs of deceased Late Sri B. Pavan and for that reason, you are hereby called upon to be present in person or through your counsel duly instructed on the 8th day of April, 2024 at 10-30 a.m. before the said Court, failing which the above Suit will be decided against you.
//BY ORDER OF THE COURT//
V.MANOJ KUMAR, Smt. S.SWAPNA
Advocates, Office at No.2-4-36/E, Plot No.12, Road No.9, New Nagole Colony, Hyderabad – 35.
Mobile :99480 98503, 8639336710

ఉద్యోగులకు పదవీ విరమణ తప్పదు



మహేశ్‌కుమార్‌ను సత్కరిస్తున్న ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, బ్రాంచ్ సెక్రటరీ చక్రధర్

సైదాబాద్, మార్చి 30 : చంచల్‌గూడ ప్రభుత్వ ముద్రణాలయం ఉద్యోగి, బీఎంఎస్ కార్మిక నేత చెవ్వ మహేశ్ కుమార్ శనివారం పదవీ విరమణ పొందిన సందర్భంగా సహచర ఉద్యోగులు, అధికారులు, బీఎంఎస్ కార్మిక సంఘం నాయకులు ఆయనకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఆత్మీయ వీడ్కోలు సమావేశంలో ఐఎన్‌టీయూసీ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రావు, బ్రాంచ్ సెక్రటరీ చక్రధర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి, హక్కుల సాధనకు విశేష కృషి చేయటంతోపాటు వారికి ఎల్లప్పుడు అండగా నిలిచారని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ సర్వసాధారణమని పేర్కొన్నారు. కార్మిక సంఘం నాయకులు శ్రీనివాస్‌రావు, సూరజ్ కిరణ్‌కుమార్, నవీన్, నందగోల్, ముంతాజ్, రాంచందర్, శ్రీశైలం పాల్గొని పూలమాలలు వేసి, శాలువలు కప్పి ఘనంగా సత్కరించారు.

సన్మానం

సైదాబాద్, మార్చి 30 : భాగ్యనగర్ జిల్లా బీజేపీ కిషన్ మోర్చా అధ్యక్షుడిగా నియమితులైన మడిగాల లక్ష్మారెడ్డి, జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలిగా నియమితులైన మంజులారెడ్డిలను శనివారం బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లింగాల హరిగౌడ్ తన కార్యాలయంలో వారిని సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి, నవీన్ పటేల, భరత్‌రెడ్డి, ఉమేశ్, చంద్రకుమార్, రమేశ్ రాజు, ఉదయ్ యాదవ్ పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం

ఎల్బీనగర్ , మార్చి 30: మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ నియోజకవర్గంలో మెజార్టీని సాధించేందుకు బీఆర్ఎస్, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు ముమ్మరంగా ప్రయత్నాలు చేస్తున్నాయి. బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పార్లమెంటు బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డితో కలసి నియోజకవర్గంలోని పలు ప్రాంతాల్లో పర్యటించి ప్రచారం జోరుగా చేస్తున్నారు. బీఆర్ఎస్‌కు నియోజకవర్గంలో మెజార్టీని అందించేందుకు వ్యూహాలు పన్నుతున్నారు. నియోకవర్గంలో బీఆర్ఎస్‌కు పట్టు కన్పిస్తుంది. ఇలా మూడు పార్టీల నాయకులు మల్కాజ్‌గిరి పార్లమెంటు స్థానంలోని ఎల్బీనగర్ అసెంబ్లీ సెగ్మెంట్‌లో విజయం కోసం ముమ్మరంగా ప్రచారంలో ఉంటున్నారు.

ప్రభుత్వ భూములు కాపాడాలని వినతి

బడంగ్‌పేట, మార్చి30: బడంగ్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సర్వే నంబర్ 153లో బట్టేల్ గుట్టను కబ్జా చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బాలాపూర్ తాసీల్దార్, మేయర్, కమిషనర్ రఘుకు శనివారం గట్ట శ్రీనివాస్ వినతి పత్రం అందజేశారు. 153 సర్వే నంబర్‌లో గ్రామ పంచాయతీ కార్యాలయానికి కొంత స్థలాన్ని కేటాయించగా అప్పటి సర్పంచ్ సూర్ణ గంటి అర్జున్ అందులో కొంత భాగాన్ని ఆయన అన్నకు ఇవ్వడం జరిగిందని ఫిర్యాదులో పేర్కొన్నారు. గతంలో ముఖ్య మంత్రి నుంచి కలెక్టర్ వరకు ఫిర్యాదు చేశామన్నారు. అప్పట్లో అక్రమ నిర్మాణాలను నిలిపివేశారన్నారు. ఇటీవల కబ్జాల పర్వం కొనసాగుతున్నాయని అన్నారు. గతంలో నిలిపివేసిన నిర్మాణాన్ని 30వ డివిజన్ కార్పొరేటర్ భీమిడి స్వప్నారెడ్డి భర్త భీమిడి జంగారెడ్డి ప్రభుత్వ స్థలంలో కొన్ని అక్రమ కట్టడాలు చేపడుతున్నారన్నారు. ఆ నిర్మాణాలను నిలిపివేయాలని కమిషనర్‌కు విజ్ఞప్తి చేశారు. అక్రమ నిర్మాణాలు చేపడుతున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. ప్రభుత్వ బోర్డులు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.

కమిషనర్ రఘుకు వినతి పత్రం అందజేస్తున్న శ్రీనివాస్

PUBLIC NOTICE
is hereby given that my client, is intending to purchase the below described properties,
All the agricultural land in Sy no. 89/ఉ/2, admeasuring Ac 0-10 guntas, situated at Dubbacherla village, Maheswaram Mandal, Ranga Reddy District from Mrs Varthya Jyothi, W/o. Raju, Occ: Farmer, R/o. Bapu Nagar, S.R Nagar, Hyderabad.
All the agricultural land in Sy no. 89/ఆ2, admeasuring Ac 0-10 guntas and land in Sy no. 89/ఉ1 admeasuring Ac 0-38 guntas, situated at Dubbacherla village, Maheswaram Mandal, Ranga Reddy District, from Yeruva Sleeva Reddy, S/o. Yeruva Show Reddy, R/o. Dubbacherla, Maheswaram, Ranga Reddy District.
All the agricultural land in Sy no. 88/ఆ/1, admeasuring 0-31 guntas, situated at Dubbacherla village, Maheswaram Mandal, Ranga Reddy District, from Mr Daduvai Vijay Kumar, S/o. D. Maha Rudrappa, R/o. Dubbacherla, Maheswaram, Ranga Reddy District.
Any person having any right, title, interest, claim or demand of any nature whatsoever in respect of the above-described properties, is hereby required to make the same known in writing along with the documentary proof thereof, to the undersigned within three days from the date of publication hereof, failing which the negotiations shall be completed, without any reference to such claims and the claims if any, shall be deemed to have been given up or waived.
S. PAVAN NANDAN
ADVOCATE
Flat no. 104, "Savitri Sadanamu" Apartments, D.no. 3-4-526/41-44, Opp HDFC Bank, Barkatpura Hyderabad-500027

ముగిసిన పది పరీక్షలు

కవాడిగూడ, మార్చి 30 : ముషీరాబాద్ విద్యామండలి పరిధిలో ఈ నెల 19 నుంచి ప్రారంభమైన పదో తరగతి పరీక్షలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. ముషీరాబాద్ విద్యా మండలి పరిధిలో 4878 మంది విద్యార్థులు పది పరీక్షలు రాశారు. పరీక్షలకు చివరి రోజు కావడంతో పరీక్షా హాల్ నుంచి బయటకు వచ్చిన విద్యార్థులు తోటి స్నేహితులను కలిసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు ఇబ్బందులు తలెత్తకుండా పటిష్టమైన చర్యలు తీసుకున్నామని ముషీరాబాద్ విద్యా మండలి డిప్యూటీ ఈఓ చిరంజీవి తెలిపారు.

అక్రమ నిర్మాణాలు కూల్చివేత

వనస్థలిపురం, మార్చి 30 : 'బల్దియా ఆదాయానికి గండి' శీర్షికన గురువారం నమస్తే తెలంగాణలో కథనం ప్రచురితమైన విషయం విధితమే. కథనానికి స్పందించిన జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు శనివారం అక్రమ నిర్మాణాల కూల్చివేతలు చేపట్టారు. సాగర్ కాంప్లెక్స్ శ్రీపురం కాలనీ సమీపంలో నిర్మిస్తున్న షెడ్డును కూల్చి వేశారు. నిర్మాణాలు ప్రారంభ దశలో ఉన్నప్పుడు చోద్యం చూస్తున్నారని, పూర్తయ్యే దశలో కూల్చివేతలు చేస్తున్నారని పలువురు విమర్శిస్తున్నారు. పక్కనే వైదేహినగర్‌లో నిర్మాణంలో భవంతులు, రాచకాల్వను కబ్జా చేసి కడుతున్న నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. చైన్‌మెన్‌లు, అవుట్ సోర్సింగ్ సిబ్బంది క్షేత్ర స్థాయిలో తిరుగుతూ నిర్మాణదారులతో కుమ్మక్కువుతన్నారన్న ఆరోపణలు కూడా ఉన్నాయి.

సాగర్ రహదారి శ్రీపురం కాలనీ సమీపంలో షెడ్డును కూల్చివేస్తున్న టౌన్‌ప్లానింగ్ సిబ్బంది